# బ్రహ్మర్షి

## –సడ్డా సుబ్బారెడ్డి

''ఒక వయసు వచ్చేటప్పటికి మనిషికి 'భవబంధాల' మీద ఆసక్తి తగ్గిపోతుంది. జీవితంలో అప్పటివరకూ ఎదురయిన అనుభవాల్ని విశ్లేషించుకుని ఏది ఒప్పో ఏది కాదో తెలుసుకున్నాక ముఖంలో అదోరకమైన తేజస్సు, కళ్లల్లో నిర్మలత్వం, చేసే పనిలో ఆప్యాయత ప్రస్ఫుటమవుతుంటాయ్. అప్పటివరకూ కేవలం బ్రతకడమే నేర్చి మనిషి ఆ తర్వాత జీవించడం మొదలుపెడతాడు. ప్రతిదీ అందుబాటులో ఉన్నా దేని మీదా ప్రత్యేకమైన ఆసక్తి ఉండదు. 'విజ్‌డమ్ ఆఫ్ లవ్' అంటే అదే. ఆ స్థాయిని దాటిన వ్యక్తికి ఋష్యత్వం వస్తుంది'' అన్నాడు వెంకట రమణ.

వాణ్ణి చూస్తుంటే నాకాశ్చర్యం అన్పిస్తుంది.

ఒక మనిషి పెరిగిన వాతావరణం, కుటుంబ విషయాలు, ఆర్థిక స్థితిగతులు పదిమందిలో ఇట్టే కలిసిపోగల చొరవ, ఆలోచించే విధానం, వాటిని అమలుపరిచే తీరు..లాంటివి జీవితాన్ని నిర్మించుకుంటున్న దశలో మనల్ని ఇబ్బంది పెట్టి ఉండొచ్చు. అయితే–మన అసలు లక్ష్యమేంటో తెలిసి దాన్ని చేరుకోవాలనే 'అంకితభావం' మనలో ఉంటే మనకున్న మైనస్ పాయింట్లేవి మన అభివృద్ధికి అడ్డుగా రావు.

దానికి ప్రత్యక్షసాక్షి నా ఎదురుగా ఉన్న రమణే.

దాదాపు వాడి పద్దెనిమిదో ఏటనుండీ వాడు నాకు తెల్సు. బాధల్లో ఉన్నప్పుడు ఎవరి భుజం కనబడుతుందా తలవాల్చుదామా అన్నట్లు క్రుంగిపోవడంగానీ, మరీ సంతోషంగా ఉన్నప్పుడు ఎగిరిగంతేయడం గానీ...వాడు చేయడం నేనింతవరకూ చూళ్లేదు. రెండూ ఒకటే వాడి దృష్టిలో.

ఒకమ్మాయి అబ్బాయి మధ్య పరిచయం తగవులాటలో ప్రారంభమైతే వాళ్ల మధ్య ప్రేమ అంకురిస్తే అది చాలా దృఢంగా ఉంటుందని చాలా సినిమాల్లో చూశాను. అదెంతవరకూ నిజమో తెలీదుగానీ అసలు రమణతో నా పరిచయమే విచిత్రంగా జరిగింది.

హాస్టల్‌లో–

''ఈ సూట్‌కేస్ ఎవరిది?'' అని విన్పించేసరికి రూములో ఉన్న అయిదుగురమూ అక్కడలేని ప్రక్క రూము వ్యక్తి గురించి మాట్లాడుకుంటున్న వాళ్లమల్లా అటువైపు తలతిప్పి చూశాము.

ఎవడో మాలాంటి కుర్రాడే. మీసకట్టు కూడా ఇంకా సరిగా ఏర్పడలేదు. ఒకే చేతిలో సూట్‌కేసుంది. మరో చేతిలో బ్యాగు. చాలా దూరం నుండే వస్తున్నాడనటానికి అతని ముఖంలోని అలసటే చెబుతుంది. మేమెవ్వరమూ సమాధానమివ్వలేదు. మా అందరికీ అతని మీద కోపంగా ఉంది.

''ఇది తీసి కొంచెం పక్కన పెడితే నా బుక్సూ, బ్యాగూ సర్దుకుంటాను'' అన్నాడతను అక్కడున్న సూట్‌కేస్‌ను చూపిస్తూ.

తనెవరో తెలీదు. రూములోకి వచ్చేముందు మమ్మల్నసలు అడగనే లేదు. ఎటువంటి 'మందుమాట'లు లేకుండా అక్కడున్న సూట్‌కేస్ తీయమంటున్నాడు. తనెవరనీ? అసలు ఎందుకొచ్చాడని? అక్కడ పెట్టి ఉన్న సూట్ కేసునెందుకు పక్కకు జరపాలని?

అందుకే మా అందరికీ అతనిమీద కోపం వచ్చింది.

''నువ్వెవరు?'' అన్నాన్నేను. అక్కడున్న సూట్‌కేస్ నాదికాబట్టి చాలాకోపంగా ఉంది నాకు.

''ఈ రూములో ఉండాల్సిన ఆరవ వ్యక్తిగా నా పేరు నమోదు చేసుకున్నారు. ఇపుడే డిపాజిట్ కట్టి వస్తున్నాను. రిసీట్ ఇదిగో'' అంటూ జేబులొంచి రిసీట్ తీసి నాదగ్గరకి వచ్చి చూపించాడు.

డిపాజిట్ అమౌంటూ, రూము నెంబరూ రాసి ఉన్నాయి అందులో.

అతను మా రూమ్మేటే అయినా నాకెందుకో అతని మీద అంతమంచి భావం కలగలేదు. నా సూట్‌కేస్ పక్కకి జరపవచ్చు. కానీ జరపలేదు. జరిపితే మొట్టమొదటి రోజే నేనతనికి లొంగిపోయాననుకుంటాడేమో? అయినా అది కాదు నేనాలోచించేది.

రూములోకి వచ్చేముందు పర్మిషన్ అడగాలి. వచ్చిన తర్వాత అందర్నీ పరిచయం చేసుకోవాలి. ఆ తర్వాత మిగిలిన విషయాలు మాట్లాడుకోవాలి. ఇదీ కనీసపు మర్యాద లక్షణం. అవేమీ అతనికి లేవు. అందుకే అతనికి సహకరించడానికి నాకు వీలవుతున్నా సహకరించ లేదు.

బహుశా ''ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్'' అన్న నానుడి నా సబ్‌కాన్షస్‌మైండ్‌లో ఉందేమో నాకు తెలీదు.

అభిప్రాయాలు మారడానికి, అభిమానం పెరగడానికి, ఆలోచనా విధానంలో మార్పురావడానికి సంవత్సరాలు సంవత్సరాలు అక్కర్లేదనుకుంటా. అయితే మిగిలిన అందరి స్నేహితులకంటే రమణే నాకు అత్యంత ముఖ్యమైన స్నేహితుడుగా మారిపోయాడు. బహుశా అందరిలాగే అతడూ నాకు తగవులాడకుండా ఉండి మామూలుగానే పరిచయమై ఉండి ఉంటే ఇప్పుడున్నంత 'క్లోజ్' అయ్యేవాడా? ఏమో...కాదని నేననుకుంటున్నాను. ఎందుకంటే– మామూలుగా ఎలాంటి గొడవా లేకుండా నాకు పరిచయమైన మిగిలిన అందరితో నా స్నేహం మొదట్లో ఉన్నంత గాఢంగా ఇపుడు లేదు కాబట్టి.

ఒక చిన్న పల్లెటూర్లో బట్టలు నేసే చేనేత కుటుంబంలో పుట్టాడు రమణ. నలుగురు సంతానమున్న ఆ కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లల తర్వాత, ఇద్దరు మగపిల్లల్లో మొదటివాడు(ట). 'చదువు' అంటే ఏమిటో తెలుసుకునే సరికి పదవతరగతి ద్వితీయశ్రేణిలో పాసయ్యాడు(ట). ఆ తర్వాత ఇంటర్‌కూడా ఎలాగోలా పాసయ్యాడు(ట).

పుట్టిందీ, పెరిగిందీ, ఇంటర్‌వరకూ చదివిందీ పల్లెటూర్లో కావటాన బయటి ప్రపంచం గురించి పెద్దగా తెలీదు. ఏది మాట్లాడాలో, ఏది మాట్లాడకూడదో అని గానీ, మనసులో ఒకటి పెట్టుకుని పైకి మరోలా మాట్లాడటం గానీ వాడిదగ్గర లేవు.

డిగ్రీలో చేరడానికి మొట్టమొదటిసారి పట్టణానికి వచ్చినపుడూ, మొదటిసారి రూములోకి వచ్చినపుడూ అతని ప్రవర్తనకి కారణం అతని 'తెలియనితనమే' కానీ 'అహంభావం' కాదని కొన్నాళ్లకు నేను గ్రహించాక, ఒక సంఘటన పట్లగానీ, ఒక వస్తువుపట్లగానీ, ఒక మనిషి ప్రవర్తన పట్లగానీ అప్పటివరకూ నాకున్న స్థిరమైన అభిప్రాయాలను ఒకే ఒక సంఘటనతో ముడిపెట్టి అంచనా వేయటాన్ని మార్చుకోవాలన్న 'జ్ఞానం' కలిగింది. ఒక మనిషి ప్రవర్తన ఒక విషయం పట్ల ఒక సందర్భంలో ఎలా ఉంటుందో, అదేమనిషి ప్రవర్తన అదే విషయం పట్ల ఇంకో సందర్భంలో అలాగే ఉండక అవసరాన్ని బట్టిగానీ, సందర్భాన్ని బట్టిగానీ చాలా కన్వీనియంట్‌గా మారిపోవచ్చు. అనే విషయం కూడా తెలిసింది.

స్త్రీ, ప్రేమ ఒక ప్రవాహం లాంటిది. ప్రవాహం కాలం ఎత్తు పల్లాల మీద ప్రవహించి ఒక పర్వతాన్ని వదిలి మరోశిఖరాన్ని చేరినట్టు స్త్రీ ప్రేమా బోయ్‌ఫ్రెండ్ మీద నుండి భర్తమీదికి, చివరికి భర్త మీద నుండి పిల్లల మీదకూ ప్రవహించి అక్కడ స్థిరపడిపోతుంది. మనుషుల మధ్య స్నేహం కూడా (ముఖ్యంగా మగాళ్ల మధ్య) ఒక ప్రవాహంలాంటిదే.

పదహారేళ్ల పిల్లగాడు తన చుట్టూ ఉన్న స్నేహితులను చూసి ఇంతమంచి స్నేహం జీవితంలో ఇంకే స్టేజీలోనూ రాదనుకుంటాడు. ఇరవై సంవత్సరాల వయసులో 'నిజమైన స్నేహం' అంటే అదేననుకుంటాడు. ఇరవై ఎనిమిదేళ్ల వయసులోనూ..ఆ తర్వాతా..అవసరాలను బట్టి, అవకాశాన్ని బట్టి, పరిస్థితులతో సర్దుకుపోయే గుణాన్ని బట్టి ఏ వయసుకి ఆ వయసులోని ఫ్రెండ్ షిప్పే నిజమైందిగా ఎలా అన్పిస్తుందో తెల్సుకుంటాడు.

మగాళ్ల మధ్య స్నేహం కూడా 'ప్రవాహం'లాంటిదే నన్న నా అభిప్రాయం తప్పు అనడానికేమో...రమణతో నా స్నేహం అదే రీతిలో కొనసాగుతుంది. అలా సాగడానికి కారణం మా స్నేహంలోని 'గాఢత' ఒక్కటే కాక మరోటి కూడా కారణం కావచ్చునేమో-అది నేనూ రమణా ఎపుడూ విడిపోకుండా కలిసే ఉండటం. అవును నిజం. డిగ్రీ అయిన తర్వాత మేమెపుడూ విడిపోలేదు. ఇద్దరమూ కలిసే చదివాం. ఒకే సిటీలో ఉద్యోగాలు సంపాయించుకున్నాం. ఒకవేళ నేనూ రమణా ఇప్పటిలా కలిసి ఉండక విడిపోయి ఉంటే..రమణమీద మొదట్లో అంటే అతడు నాకు పరిచయమైన ఆరునెలల్లో ఉన్నంత స్వచ్ఛమైన అభిప్రాయమే ఇపుడూ ఉండి ఉండేదా? లాజికల్‌గానూ, రేషనల్‌గానూ, డిస్క్రెషన్‌గానూ, ఎనలైజింగ్‌గానూ ఏవిధంగా ఆలోచించినా- ఉండకపోవచ్చుననుకుంటాను.

ఏమయితేనేం, ఎలాగయితేనేం...ఇప్పటికీ అంటే దాదాపు ఇరవై ఆరు సంవత్సరాల నుండీ మేమిద్దరమూ మంచి స్నేహితులమే. అయితే ఈ ఇరవై ఆరు సంవత్సరాల కాలంలో మా జీవితాల్లో చాలా అనూహ్యమైన మార్పులొచ్చాయి.

• • •

సి.ఏ. పూర్తిచేసి బాగా డబ్బున్న కుటుంబంలోని అమ్మాయిని పెళ్లి చేసుకున్నాక, నా మామగారి పేరు ప్రఖ్యాతులవల్ల నా ప్రాక్టీసు బాగా అభివృద్ధి చెందసాగింది. పెళ్లయిన సంవత్సరానికల్లా రెండు కార్లు కొనగలిగాను. కొంత డబ్బు 'బ్లూ చిప్' కంపెనీల్లో ఇన్వెస్టు చేశాను. ఇవికాక, కొంత డిపాజిట్టు బ్యాంక్‌లో నా పేర అకౌంట్‌లోనూ, నా భార్య పేరు మీదా కొంత వేయగలిగాను.

నా వివాహమైన సంవత్సరానికల్లా రమణా ఒక పేదింటి అమ్మాయిని 'చూసి' పెళ్లి చేసుకున్నాడు. చూసేమిటి? చూడకుండా కూడా చేసుకుంటారా? అనుకుంటున్నారా? వాడు కావాలనే అలాటి అమ్మాయిని చూసి మరీ పెళ్లి చేస్కున్నాడు కాబట్టి. నాకా విషయం చాలా తెలివిలేని వ్యవహారంలా అన్పించింది. అంతకష్టపడి సి.ఏ. చదివి ప్రాక్టీసు పెట్టాక కనీసం ఇరవై లక్షలైనా వచ్చే కట్నం వదులుకుని వాడిలా చెయ్యడం నాకేం నచ్చలేదు.

మన దగ్గిర బాగా డబ్బుంటే ఇక డబ్బుకేం కొరత లేదు కదాని మనకున్న ఆదర్శాలకు విలువ ఇవ్వడం మంచిదే కానీ మనమే ఆసరా దొరక్క అల్లాడుతుంటే వేరే ఎవరికో చెయ్యి ఎలా అందించగలం? వాడెలా ఆలోచించాడో తెలీదుగానీ నాకు మాత్రం ఆవిషయం 'ఆలోచించే సామర్థ్యం కలిగిన వ్యక్తి చేసే పని'లా అన్పించలేదు.

కాలచక్రంలో రోజులు దొర్లుతున్నాయి. నాకిద్దరు పిల్లలు ఒకమ్మాయీ, ఒకబ్బాయీ కలిగారు. వాడికీ ఇద్దరు పిల్లలు అబ్బాయి, అమ్మాయి.

మా అమ్మాయిని ఎం.సి.ఏ చదివించి లండన్‌లో స్థిరపడ్డ ఒక తెలుగు కుటుంబంలోని వ్యక్తికిచ్చి రెండు సంవత్సరాల క్రితమే పెళ్లి జరిపించాను కట్నంగా డెబ్బయి అయిదు లక్షల రూపాయలిచ్చి.




మా వాణ్ణి సి.ఏ. చదివించాను. వాడిచేత ప్రాక్టీసు ప్రారంభింప చేశాను. వాడేమీ కష్టపడక్కర్లేకుండా నా క్లయింట్లందరూ వాడి క్లయింటయ్యే విధంగా నేను రిటైర్ అయ్యాను. జీవితంలో నాకున్న 'ఫాంటసీ' లన్నీ నా కళ్ల ముందు ప్రత్యక్షమయ్యేవిధంగా చేసుకోగలిగాను. ఇప్పటివరకూ నాకు తీరనికోరికలంటూ ఏమీ లేవు. బరువు బాధ్యతలూ లేవు. ఏ చింతలూ లేవు. అయితే ప్రస్తుతం నాకున్నది ఒకే ఒక్క ఆలోచన- మా అబ్బాయి వివాహానికి కట్నంగా ఎంత తీసుకోవాలని? ఆ చుట్టుపక్కల ఎవరో మూడు కోట్లు తీసుకున్నారని మా ఆవిడ అంటుంటే విన్నాను. ఇలా పదిమంది నోళ్లల్లో నాపేరు నానాలంటే, పదిమందికీ నా గొప్పతనం తెలియాలంటే కనీసం ఆరుకోట్లైనా తీసుకోవాలి.

ఇదిలాఉండగా ఓ రోజు-పోస్ట్‌లో ఓ శుభలేఖ వచ్చింది. తీసి చూస్తే ....

వధువు: అనుపమ

వరుడు: మహేష్...అని ఉంది. అనుపమ అంటే రమణ కూతురు. అది చూడగానే వాడిమీద నాకు పీకల్దాకా కోపం వచ్చింది. ఈసారి అటో, ఇటో తేలిపోవాలి అనుకున్నాను.

పెళ్లిరోజు వాణ్ణి ఒక పక్కగా పిలిచి-

''అసలేమిట్రా. నీకు మతేమైనా ఉందాసలు?'' అన్నాన్నేను ఉపోద్ఘాతమేమీ లేకుండా.

''ఏ విషయంలోరా'' మామూలుగానే నవ్వుతూ అడిగాడు వాడు.

''నీకు తెలీదనుకోకు. నువు చదివిన చదువంతా ఏమైంది? నువ్వు అసలు ఆలోచించే ఈ పనులన్నీ చేస్తున్నావా? నువ్వెలాగూ బాగా అనుభవిస్తూ సుఖంగా బ్రతకలేకపోతున్నావు. కనీసం పిల్లల్నన్నా సుఖంగా బ్రతకనీ కూడదా? కట్నం కోసం కక్కుర్తిపడి ఇలాంటి సంబంధం ఖాయం చేసుకుంటావా?'' అన్నాను.

వాడు పెళ్లి చేసుకున్న నాటి నుండీ వాడి తీరుపట్ల, ప్రవర్తించే విధానం పట్లా నాకు చాలా కోపంగా ఉంది. దాన్ని బయటపెట్టే అవకాశం ఇంతవరకూ రాలేదు. ఈరోజు వచ్చింది. నాకొచ్చిన ఈ అవకాశాన్ని వదలదల్చుకోలేదు నేను. అదీగాక అలా మాట్లాడేటంత చొరవ కూడా వాడి దగ్గరుంది నాకు.

''నువ్వనుకుంటున్నట్టు నేను కట్నం కోసం కాదురా ఈ సంబంధం మెచ్చింది. అసలామాటకొస్తే నేను అబ్బాయిని...మొట్టమొదటిసారిగా చూసింది నిశ్చితార్థం రోజే. అమ్మాయి క్లాస్‌మేటట. ప్రేమించుకున్నారట. వాళ్ళకి

## ఫస్ట్ అండ్ ఫస్ట్

★ తెలుగులో పూర్తి కలర్ చిత్రం తేనె మనసులు. హీరో కృష్ణ మొదటి సినిమా కూడా ఇదే.

★ బాపు మొదటిసారిగా 'ఓసాత్‌దిన్' పేరుతో నిర్మించిన హిందీ చిత్రంలో ఓ నగల వ్యాపారిగా కనిపిస్తారు. (రాధాకల్యాణం చిత్రాన్ని పైపేరుతో పునర్నిర్మించారు) ఆ తర్వాత మరే సినిమాలోనూ నటించిన దాఖలాలు లేవు. ఇంగ్లీష్‌లో తను దర్శకత్వం వహించే ప్రతి సినిమాలో ఏదో ఓ ఫ్రేమ్‌లో కనిపించడం అల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ అలవాటు.

★ ఎన్టీఆర్ నటించిన తొలి జానపద చిత్రం పాతాళభైరవి.

★ అక్కినేని నాగేశ్వరరావు హీరోగా నటించిన తొలి చిత్రం సీతారామజననం. ఆ సినిమాలో ఆయన అందుకున్న పారితోషికం రెండు వందలయాభై.

## శ్రీదేవి క్లాసులు




★ పొరపాటున ఢిల్లీలో 'మీరు యాక్టింగ్ క్లాసులు తీసుకుంటున్నారుటగా' అని ఓ పాత్రికేయుడు అతి భయం భయంగా అడిగి అనవసరంగా బుక్కయిపోయాడు.

''నాకు ఓపాప. ఎంతో చిన్నపాప. చాలా చిన్నపాప. దాన్ని ఆడిస్తూ వుండటానికి టైంలేదు. అలాంటిది నేను యాక్టింగ్ క్లాసులు తీసుకోవడమా?'' అంటూ అరగంటపాటు ఆ పాత్రికేయుడి చెవుల తుప్పొదిలేలా క్లాసు తీసుకుందిట.

ఇంత చిన్న ప్ర.. (ప్రశ్న)కు, అంత పెద్ద జ.. (జవాబా?)నా?

**- విరాజి**




లాగూ...''

''ఇరవై సంవత్సరాల వయసులో వాళ్ళకి ప్రేమ గొప్ప దిగానే కన్పించొచ్చు. కానీ ఇంతవయసున్న నీకు తెలీదా అందులో నిజమైన ప్రేమెంతన్నది. దానివల్ల లాభాలేమిటో, నష్టాలేమిటో. రేపు రెండు సంవత్సరాల తర్వాత వాళ్ళకి 'ఆవేశం' తగ్గి ఆలోచించుకున్నాక ఒకరిమీద మరొకరికి ఇంట్రెస్టు తగ్గిపోతే అపుడు తెలుస్తుంది, అందులోని నిజమైన ప్రేమ ఎంతన్నది. అలా జరిగితే దానికి బాధ్యుడవు నువు కాదా. అయినా ఆవేశంలో వాళ్లేదో నిర్ణయం తీస్కుంటే నువూ దానికి తలూపడమేనా? కొంచెమైనా ఆలోచించక్కర్లేదా? ఇవన్నీ నీ ఆదర్శాలా? అయినా ఎవర్ని ఉద్ధరించడానికి ఇలాంటి ఆదర్శాలు. రేపేదైనా జరగరానిది జరిగితే జీవితమంతా దాన్ననుభవించేది ఆ అమ్మాయి. దానికన్నా ముందు మానసిక క్షోభ ననుభవించేది నువ్వూ నీ భార్యా. ఇవన్నీ జీవితానికి సంబంధించిన విషయాలా. కొంచెం ముందూ వెనుకా ఆలోచించి తీసుకోవలసిన నిర్ణయాలు.''

ఇప్పటికి నా ఆవేశం పూర్తిగా తగ్గిపోయింది.

నావంక చూస్తూ వాడన్నాడు. ''ఇవన్నీ నేనాలోచించలేదంటావురా. రిస్క్ అనేది పెద్దలు కుదిర్చిన వివాహాల్లో ఉండదు అని నేననుకోను. రోజూ ఎంతమంది గురించి చదువుతున్నాం. వింటున్నాం. పెద్దలు కుదిర్చినదైతే బాధ్యతంతా వాళ్లే నెత్తిన వేసుకుని ఎలాగోలా సర్దిచెబుతారుగా అంటావేమో. సర్దిచెప్పినా సర్దుకుపోగల ఛాన్సు సగమేగా ఉండేది. మరటువంటప్పుడు ప్రేమ వివాహమైతేనేం. పెద్దలు కుదిర్చిన దైతేనేం? నా కూతురి విషయంలో అలా జరుగుతుందని నేననుకోవడం లేదు. ఒకవేళ అలా జరిగితే మనం చెయ్య గలిగేదేముంది. దాని రాత అంతేనని సరిపెట్టుకుందాం. ఇకపోతే నువ్వన్నావు చూడూ ఆదర్శమా ఇదంతా అని.

ఏది ఎవరికి ఆదర్శంరా. ఫీజేమీ లేకుండా క్లయింటుకి పనిచేసి పెట్టడం ఒకరికి ఆదర్శంగా అన్పిస్తే, లంచం తీసుకుని పనిచేసి డబ్బు తీసుకుని కూడా పని చేసి పెట్టడం అనేది ఆదర్శంగా ఇంకొకరి కన్పిస్తుంది. నిజం చెప్పాలంటే- ఆదర్శాల గురించీ, సిద్ధాంతాల గురించీ నేనెప్పుడూ ఆలోచించనే లేదు.''

అయితే నన్నాశ్చర్యపరిచింది వాడిచ్చిన జవాబు కాదు. వాడి నిగ్రహశక్తి. శాంత స్వభావం. నేనంత కోపంతో ఊగిపోతూ దాదాపు వాణ్ణి తిట్టినంత పనిచేస్తే వాడి ముఖంలో ఎలాంటి ఫీలింగూ లేదు. (ఫీలింగైతే లేదు కానీ, 'ఏదో' ఉందనిపించింది. ఆ 'ఏదో' ఏవిటన్న సంగతి కొన్ని రోజుల తర్వాత తెల్సింది నాకు)

వివాహమయ్యాక ఇంటికొచ్చాను.

ఆ తర్వాత కొన్నాళ్లకు వాళ్ళబ్బాయి వివాహానికీ వెళ్లాను. అమ్మాయి పెద్దగా చదువుకోలే... కట్నం కూడా పెద్దగా తేలేదు. అయితే ఈ విషయం గురించి నేను పట్టించుకోవడం మానేశాను. వాడి ... వాణ్ణి అనుభవించనీ అని.

● ● ●

సమయం అర్ధరాత్రి ఒంటిగంట కావస్తుంది.

చేతిలో ఉన్న పుస్తకంలోని ఆ నాలుగు లైన్లను అప్పటికే ఎనిమిదిసార్లు చదివాను. మొదటిసారి చదివినప్పుడు అసలర్థం కాలేదు. రెండోసారికి కొంచెం, మూడోసారికి ఇంకొంచెం, నాలుగవసారికి అసలు అర్థం తెలిసింది.

మళ్లీ చదివాను అదే వాక్యాన్ని!

''.......మార్స్ మీద నివాసం ఏర్పరచుకోబోతున్నాడు. ఒక చిన్న అవశేషాన్ని బట్టి కొన్ని కోట్ల సంవత్సరాల క్రితం నాగరికత ఎలా ఉండిందో అంచనా వేయగలుగుతున్నాడు. జీవుల్ని కృత్రిమంగా పునరుత్పత్తి చేస్తున్నాడు. సముద్రాల లోతును కొలుస్తున్నాడు. ఆల్ప్స్ పర్వతాల అందాలను వీక్షించగలుగుతున్నాడు.. ఇన్ని శాస్త్రాలలో యింత ప్రగతిని సాధించిన మనిషి సాటి మనిషి దగ్గిరకొచ్చేటప్పటికి సంకుచితమైపోతున్నాడు. నేనే..నేనొక్కణ్ణే అనుకుంటూ తెలివిహీనంగా ప్రవర్తిస్తున్నాడు. మనిషెంత మూర్ఖుడు?''

పుస్తకం మూసేసి అవే వాక్యాల్ని మననం చేసుకున్నాను. ఆలోచించే కొద్దీ ఆ వాక్యాలన్నీ నాకోసమేనేమో నన్పించాయి. నేనాలోచిస్తున్నాను.

ఆ అర్ధరాత్రిలో..ఆ నిశ్శబ్దంలో..ప్రపంచమంతా గాఢ సుషుప్తిలో ఉన్న సమయంలో..ఇన్ని సంవత్సరాలకి చిత్రంగా నాలో 'ఆత్మచింతన' ప్రారంభమైంది.

ఎందుకోసం సంపాదించానిన్నాళ్లూ. నేనిన్నికోట్లు సంపాదించి నా కొడుక్కిస్తే వాడూ అంతకు రెండింతలు సంపాదించి వాడి కొడుక్కిస్తే వాడూ వాడి కొడుక్కిస్తే..ఇక దీనికి అంతమెప్పుడు? పేదవాడి పరిస్థితి మెరుగుపడే దెపుడూ? ప్రతి మనిషికీ సాంఘికన్యాయం జరిగేదెపుడూ? నైతిక విలువలు రక్షించబడేదెపుడూ? అసలు ఇన్ని సంవత్సరాల నా జీవితంలో నేనేం సాధించాను?

పక్కనే పడుకున్న నా భార్య నిద్రలోనే తన కాలు తీసి నామీద వేసింది. ఆమె వెచ్చటి శ్వాస ఇపుడు నా మెడను తాకుతుంది.

ఎపుడో తెల్లవారు ఝామున ఆలోచనలన్నిటికీ ఓ రూపం వచ్చింది. జీవిత పరమార్థమేమిటో అవగతమైంది. జీవితాన్ని మలుపుతిప్పే ఆలోచనల తాలూకు బీజం నా మనసుక్షేత్రం మీద అలా ఆ అర్ధరాత్రి సమయంలో పడి తెల్లారే సరికల్లా మహావృక్షమైంది. ఒకవేళ అవే వాక్యాలు పగటిపూట చదివివుంటే నామీద యిప్పటంత ప్రభావాన్ని చూపి ఉండేవా? నిశ్చయంగా ఉండకపోవచ్చును.

ఉదయం నిద్రలేవగానే రమణ ఇంటికి బయలుదేరాను కారులో. కారు పార్కింగ్ చేసి ఇంటి ఆవరణలోకి అడుగుపెట్టాను. ఎదురుగ్గా ఉన్న దృశ్యాన్ని చూసి అప్రతిభుడనయ్యాను.

పచ్చటి గడ్డి పరకలమీద ఎంతో ఏకాగ్రతతో..అంతా నాలుగైదు సంవత్సరాల వయసు పిల్లవాళ్లు దాదాపు

ఇరవైమంది పలకలూ, బలపాలూ పట్టుకుని రమణ నల్లబోర్డు మీద అ, ఆలు రాస్తూ ఉచ్చరిస్తుంటే వాళ్లూ అతణ్ణి అనుసరిస్తున్నారు.

ఆ దృశ్యం ఎంతో మనోహరంగా ఉంది.

సంతోషం, దుఃఖం, ఆలోచన, అంతర్మథనం, కొంచెం విషాదం.. అన్నీ కలగలిసి హృదయం ఆనందంతో ఉప్పొంగింది. నా కొడుకు పెళ్లికి కట్నంగా ఆరు కోట్లు తీసుకున్న రోజు కూడా ఇంతటి ఆనందం అన్పించలేదు నాకు.

గంట తర్వాత పిల్లలంతా వెళ్లిపోయాక-మొదటి నుండీ నా ఆలోచనలూ, వాటిల్లో మార్పులూ, కొత్త ఆలోచనల గురించి చెబుతూ రాత్రి వచ్చిన ఆలోచనల గురించి కూడా చెప్పాను. వాడు అంతా విన్నాడు నిశ్శబ్దంగానే.

అదే చిరునవ్వు. అదేశాంతం.

వాడన్నాడు. ''జీవితపు చివరిదశలో ప్రతిమనిషీ సన్యాసం పుచ్చుకోవాలన్న హితోక్తులు చెప్పను. గానీ మన అవసరాల్ని మించి ఏది లభ్యమవుతున్నా దాన్ని అనవసరంగా భావించి వదిలేసుకోవాలి. నువ్వు కోట్ల రూపాయలు సంపాదించి నీ పిల్లల కిచ్చావు. ఆ డబ్బు, ఆస్తి చూసి వాళ్లు సంతోషపడతారని నువ్వనుకుంటున్నావు గానీ నిజంగా వాళ్లు సంతోషపడరు. ఒక కష్టం తర్వాత వచ్చిన సుఖం, ఒక దుఃఖం తర్వాత వచ్చిన ఆనందంలో ఉండే నిజమైన సంతోషమేమిటో వాళ్లకు తెలీదు. నువు చేసిన పనివల్ల వాళ్లు తమ ఆలోచనాశక్తిని, సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని గుర్తించరు. అన్నిటికన్నా ముఖ్యంగా ఏదైనా సాధించాలన్న కోరిక పుట్టదు. అలాంటి 'తపన' లేనపుడు మిగిలినవేవి ఉన్నా ఉండీ వ్యర్థమే. అలా అని అందరూ అలానే ఉంటారని కాదు. తల్లిదండ్రుల ఆస్తులు వున్నా తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి తమ జీవితాన్ని 'జీరో బేస్' నుండి ప్రారంభించి ఉన్నత శిఖరాలనధిరోహించిన వాళ్లూ ఉన్నారు. ఉంటారు. అటువంటి వాళ్లు దీనికి మినహాయింపు''

ఇన్ని రోజులూ వాణ్ణి పల్లెటూర్లో పుట్టిన రమణగానే చూశాను. ఇపుడు వాడిలోని అసలైన రమణను చూస్తున్నాను. అంత 'ఆలోచన' వాడి అంతర్మథనంలో ఎలా మొదలైంది? ఎపుడు మొదలైంది? మనసు పొరల్లో ఇంత సంఘర్షణ జరుగుతున్నా వాడు నిశ్చలంగా ఎలా ఉండగలిగాడు?

''కోనసీమ కొబ్బరాకూ, గల గలా గోదారి, ఎగిరే పక్షి, లేచే కెరటం, కదిలే ఆకు,

గూడు పడవ, ఓడ సరందుపాట, పిండి వెన్నెల, గండు తుమ్మెద, అరవిరిసిన మందారం, ఆవకాయ పచ్చడి, కాలి అందెల చప్పుళ్ళు, పసిపాపల పెదాల మీది అమాయకపు చిరునవ్వు, ప్రాతఃకాలం చెట్ల ఆకుల మీద నిలిచిన మంచు బిందువులూ, సాయంకాలం గుడిలోని ధ్వజస్తంభం మీద పడిన సూర్యకిరణం, నిర్మలమైన నిశ్శబ్దమైన నిశ్చలమైన కొలను, నిద్రగన్నేరు పూవు, ఆరుద్ర పురుగు, వర్షం వెలిసిన తర్వాత స్వచ్ఛమైన ఆకాశం, దూరంగా ఎగురుతున్న కొంగలు, సముద్ర తీరం, దూరంగా భూమీ ఆకాశం కలిసేచోటు, ఆగి ఆగి వినబడే కోయిల కూత, అర్ధరాత్రి హరికేన్ లాంతరు వెలుగులో జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం, ఏడాదికొకసారి వచ్చే పండగ, కొబ్బరాకుల్లోంచి జాలు వారే వెన్నెల కిరణం... మనిషి సంతోషంగా ఉండాలంటే ఇంతకంటే మరింకేం కావాలి. ప్రకృతిలోని అందాలను ఆస్వాదించగలిగేటంత విశాలదృక్పథం, స్పందించగలిగే హృదయమూ, అర్థం చేసుకోగల సహృదయమూ ఉంటే చాలు.

మనకుండే సంకుచితమైనటువంటి భావాలు, ఆలోచనలు వదులుకోవాలి. విశ్వజనీనమైన సత్యం (యూనివర్సల్ ట్రూత్) ఒకటుందని తెలుసుకోవాలి. అపుడు 'నా' దన్నదే ఉండదు. అంతా మనదే. నేను నావాళ్లు అన్న దృక్పథం మారి ప్రపంచమంతా మనవాళ్లే అన్న భావం కలుగుతుంది. అపుడు మనల్ని ఏ విషయమూ బాధించలేదు.

ప్రపంచంలోని ఎవరేపని చేసినా దాని వెనకున్న ఒకే ఒక కారణం-ఆనందం. ఒకరికి సంగీతంలో ఆనందం దొరికితే ఒకరికి చిత్రలేఖనంలో దొరుకుతుంది. ఒకరికి సాహిత్యంలో ఆనందం దొరికితే మరొకరికి మందు కొట్టడంలోనూ, ఇంకా కొంతమందికి గంటల తరబడి కబుర్లు చెప్పుకోవడంలోనూ ఆనందం దొరుకుతుంది. అది రకరకాల మనుషుల, మనసుల స్థాయీభావాల్ని బట్టి ఉంటుంది. నీకు డబ్బు సంపాదించడంలోనూ, నాకు ఇలా చెయ్యడంలోనూ ఆనందం ఉంది. ఏదీ తప్పుకాదు. మనం ఏ పనిచేసినా నిర్మాణాత్మకమైందిగా ఉండాలి.

అలాంటి ఆలోచన నీకు రాత్రి కలిగింది. ఒక్కసారి ఆ ఆలోచన కలిగితే చాలు. జీవితంలోనే మార్పొస్తుంది. నువూ మారిపోతావు.''

వాడు చెప్పడం ముగించాడు. నేనేమీ మాట్లాడలేదు. మాట్లాడటానికేముంది? కోటి అభిప్రాయాలూ, అనంతకోటి ఆలోచనలతో నిశ్శబ్దంగా వెనుదిరిగాను.

కారు స్టార్టు చేసి ఇంటికి బయలుదేరాను.

ఇన్ని ఆలోచనల గజిబిజి మధ్య ఒక చిన్న సందేహం- అసలింతకీ వీడెవడు?

ఎందుకో తెలీదుగానీ- భద్రాచలం రామదాసు, అన్నమయ్య, త్యాగరాజు, వేమన, రామకృష్ణపరమహంస, వివేకానందుడు నాకాక్షణం మదిలో మెదిలారు.

మళ్లీ అదే ప్రశ్న- అసలింతకీ వీడెవడు? వీళ్లలాంటి వాడేనా? అపుడు గుర్తొచ్చింది హఠాత్తుగా-వాడి కూతురి పెళ్లిలో నేనెంతగా వాణ్ణి తిట్టినా వాడి ముఖంలో ఎలాంటి కోపమూ లేదు. ఆ మాటకొస్తే ఏ ఫీలింగూ లేదు. 'లేదు' అనుకోవడం ఆత్మవంచనవుతుంది. ఉంది. వాడి ముఖంలో తేజస్సుంది. చెప్పేమాటల్లో ఆప్యాయత ఉంది. కళ్ళల్లో నిర్మలత్వం వుంది.

అవును నిర్మలత్వం శాంత స్వభావం అంటే వీడెవరు?

ఋషా? బ్రహ్మర్షా?

★

# ఇలా కావాలని

''మీ విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక మహాత్మాగాంధీ, ఒక సుభాష్ చంద్ర బోస్, ఒక అల్లూరి సీతారామరాజులాగా తయారవ్వాలి!'' అన్నాడు ఒక రాజకీయ నాయకుడు స్వాతంత్ర్య దినోత్సవనాడు.

వెంటనే ఒక విద్యార్థి లేచి, ''సారీ సార్.. మాలో ప్రతి ఒక్కరికి చిరంజీవి.. టెండూల్కర్.. రహమాన్ లాంటివారుగా తయారు కావాలని వుంది!'' అన్నాడు.

# టెస్టింగ్

''రేపు రాత్రి రెండుగంటలకి రమ్మంటున్నారు. ఏదయిన అర్జెంట్ పనా?'' అడిగాడు వంశీ.

''అబ్బే ఏంలేదు. నేనొక అల్సేషియన్ కుక్కని కొన్నాను. అది దొంగలని పట్టుకుంటుందో.. లేదోనని'' చెప్పాడు ఆచారి.

# అర్థంకాలేదు

''మా అమ్మాయిని నిన్న రాత్రి సినిమా చూసివస్తుండగా బలవంతంగా ముద్దుపెట్టుకున్నావట.. ఎందుకు?'' గద్దించాడు పరంధామయ్య.

''పగలు ఆమెను చూసాక నాకూ అదే అర్థంకాలేదండి!'' నొచ్చుకున్నాడు సురేష్.

# ఉపవాసం

శ్రీనివాస్ ఓ అమ్మాయి వెంటపడుతూ ''హాయ్ డార్లింగ్! ఓసారి ఇటు తిరిగి చూడు'' అన్నాడు.

''ఏం.. ఎలాగుంది? చెప్పుదెబ్బలు తినాలనుందా?'' అందా అమ్మాయి కోపంగా.

''లేదండి. ఇవాళ నాకు ఉపవాసం. ఏమీ తినను!'' అన్నాడు శ్రీనివాస్.

- పి.వి. మురళీకృష్ణ (హైద్రాబాద్)

